మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్‌లో ఇసుక బజార్ ప్రారంభం

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 17 : తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇసుక బజార్‌ను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆ సంస్థ చైర్మన్ అనిల్‌తో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఇల్లు కట్టుకునే ప్రజలకు తక్కువ ధరకే ఇసుక ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. నాణ్యమైన సన్న ఇసుక రూ. 1800లకే మెట్రిక్ టన్ను, దొడ్డు ఇసుక రూ. 1600లకే మెట్రిక్ టన్ను ప్రభుత్వం విక్రయిస్తుందన్నారు. 365 రోజులు వినియోగదారులకు ఒకే ధరకు లభిస్తుందని తెలిపారు. 24/7 వినియోగదారులకు బుకింగ్ సౌకర్యం అందుబాటులో ఉంటుందన్నారు. టీజీఎండీసీ చైర్మన్ అనిల్ మాట్లాడుతూ సామాన్యులకు నాణ్యమైన ఇసుకను ఇవ్వాలన్నదే లక్ష్యమన్నారు. ఇసుక బజార్‌లో 10,6, 2 టన్నుల వాహనాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రోబో ఇసుక వే బిల్లులు లేకుండా విక్రయిస్తున్న వారిపై చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో టీజీఎండీసీ మేనేజింగ్ డైరక్టర్ సుశీల్‌కుమార్, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీవాణి, నాయకులు జైపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మహేందర్‌గౌడ్, పెంటయ్య, రాజు, కాంట్రాక్టర్లు, లారీల ఓనర్లు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలు జాగ్రత్తలు పాటించాలి

అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో

మంచాల, మార్చి 17: ఉపాధి హామీ కూలీలు వేసవి కాలంలో వడ దెబ్బ బారిన పడకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. సోమవారం మంచాల మండల పరిషత్ కార్యాలయంలో వైద్య శాఖ, ఉపాధిహామీ పథకంలో పనిచేసే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎండాకాలంలో కూలీలు ఉదయం 6నుంచి 12గంటల వరకు పనిచేసేవిధంగా అధికారులు చూడాలని చెప్పారు. పనిచేసే ప్రాంతాల్లో కూలీలకు నీడతో పాటు తాగునీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లలో పాటు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో మంచాల వైద్యాధికారి శ్రవణ్‌కుమార్, సూపరింటెండెంట్ అజీమ్, ఈసీ విమల, సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఇబ్రహీంపట్నం, మార్చి 17 : ఎన్నికల ముందు పేదలకు కేటాయించిన డబుల్‌బెడ్‌రూం ఇండ్లను అప్పజెప్పకపోవటం ఏమిటని, సీపీఐఎం జిల్లా కమిటీ సభ్యులు రావుల జంగయ్య అన్నారు. పేదల ఇండ్లను వెంటనే అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఇబ్రహీంపట్నం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంచాల మండల పరిధిలోని నోముల సమీపంలో 96 మంది పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కేటాయింపు చేసిన వాటిని పేదలకు అప్పగించకపోవటంపై నిరసన వ్యక్తం చేశారు. నోముల రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 100లో నిర్మించిన 96డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నోములకు చెందిన 31మందికి చెన్నారెడ్డి డూగకు చెందిన ఐదుగురికి, లింగంపల్లికి చెందిన 30మంది, మంచాలకు చెందిన 30మందికి గత ఎన్నికల ముందు కేటాయించారు. కానీ పేదలకు కేటాయించిన ఇండ్లను నేటికీ అప్పగించకుండా కాంగ్రెస్ సర్కారు చోద్యం చూస్తుందన్నారు. వెంటనే పేదలకు కేటాయించిన ఇండ్లు వారికి అప్పగించాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు జగన్ బీఆర్‌ఎస్ నాయకులు రాచకొండ పరమేశ్, భిక్షపతి, బాలరాజు ఉన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కడ్తాల్, మార్చి 17: విద్యార్థులు క్రీడల్లో జాతీయస్థాయిలో రాణించాలని బీఆర్‌ఎస్ యువజన విభాగం కడ్తాల్ పట్టణ అధ్యక్షుడు కృష్ణ అన్నారు. ఇటీవల సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం పాఠశాలలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జంగయ్య, పీఈటీ భీముడునాయక్, నాయకులు రవి, సురేశ్, మహేశ్, అశోక్, శ్రీశైలం, వెంకటేశ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలి

కొత్తూరు, మార్చి 17: విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంపొందించుకోవాలని బీఆర్‌ఎస్ నాయకుడు ఎమ్మె సత్యనారాయణ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో చదువుతున్న మొత్తం 120 మంది విద్యార్థులకు ఆయన స్పోర్ట్స్‌డ్రెస్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కృష్ణయాదవ్, హెచ్‌ఎం ప్రసన్నలక్ష్మి, మాజీ సర్పంచ్‌లు బాల్‌రాజ్, సత్తయ్య, మాజీ ఉప సర్పంచ్‌లు రమేశ్, రమేశ్, శ్రీరాములు, నాయకులు ఇంద్రసేనారెడ్డి, జగన్, జైపాల్, భీమయ్య, రాజు, బాబునాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై సీఎం వ్యాఖ్యలు అర్థరహితం

మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

కడ్తాల్, మార్చి 17: అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టులపై చేసిన వ్యాఖ్యలు అర్థరహితంగా ఉన్నాయని సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి విమర్శించారు. పత్రిక స్వేచ్ఛను హరిస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు మౌన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు జర్నలిస్టులపై అపార ప్రేమను కనబరిచిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే పత్రికలపై విషం చిమ్ముతున్నదని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులపై కాంగ్రెస్ సర్కార్ అక్రమ కేసులు బనాయించడం తగదన్నారు. ముఖ్యమంత్రి హోదాలో రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సాక్షిగా.. ప్రతిపక్షాల నేతలను బట్టలు ఊడదీస్తా, రోడ్లపై ఉరికిస్తా అనే వ్యాఖ్యలు చేయడం సబబేనా అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై విమర్శలు చేయడం కాంగ్రెస్ పార్టీ అవివేకానికి నిదర్శమన్నారు. జర్నలిస్టులపై సీఎం చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ కడ్తాల్ గ్రామాధ్యక్షుడు రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ రమేశ్‌నాయక్, నాయకులు పాండునాయక్, వెంకటేశ్, రామచంద్రయ్య, నాగార్జున, అంజినాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.



మోహన్‌రెడ్డిని ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే

బాధిత కుటుంబానికి పరామర్శ

కొందుర్గు, మార్చి 17: మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డిని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పరామర్శించారు. మోహన్‌రెడ్డి చిన్న కుమార్తె ప్రగతిరెడ్డి(35) ఆమె కుమారుడు అర్విన్(06) అత్త సునీత(56) అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మోహన్‌రెడ్డిని ఓదార్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ కవితానారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్‌పటేల్, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్సీలను వర్గీకరించాలి

చేవెళ్లటౌన్, మార్చి 17: చేవెళ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ మాదిగా ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కోసం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయకపోవడం వల్లనే మాదిగా జాతి విద్యా, ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి శివశంకర్, ఎంఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని, భాను ప్రసాద్, ఘనపూరం గ్రామ అధ్యక్షుడు రాములు, మల్కాపూర్ గ్రామ అధ్యక్షుడు శాంతి కుమార్, నాయకులు వెంకటేశ్, విజయ్, కుమార్, మల్లేశ్, శివ, బల్ లింగం, రాజుకుమార్, సత్యానందం, అశోక్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.

ఆశలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశవర్కర్లు

ఇబ్రహీంపట్నం, మార్చి 17 : అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశవర్కర్లకు రూ.18వేల వేతనం నిర్ణయించాలని సీఐటీయూ మండల కన్వీనర్ బుగ్గ రాములు డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశలకు రూ.18వేల వేతనం నిర్ణయించాలని, పీఎఫ్, ఈఎస్‌ఐ కల్పించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా ఆరోగ్య సేవలు అందజేస్తున్న ఆశలకు ఉద్యోగ భద్రత లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆశవర్కర్లకు వేతనాలు పెంచుతామని చెప్పిందని, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రూ.50లక్షల ఇన్సూరెన్స్ అమలు చేసి మరణించిన వారికి రూ.50వేలు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు మణెమ్మ, సుకన్య, నాగమణి, ఆండాలు, పావని, మాధవి, మంగ, జంగమ్మ, భాగ్యలక్ష్మి, శశికళ, భాగ్యమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరాహార దీక్షలు

చేవెళ్ల రూరల్, మార్చి 17 : శంకర్‌పల్లి మండలం కొండకల్, వెలిమెల తండా శివారులోని లంబాడ గిరిజన ప్రజలు తమ 80 ఎకరాల బిలాదాఖల భూముల ఆక్రమణలపై చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 66వ రోజుకు చేరాయి. సోమవారం దీక్షలో పాల్గొన్న భూ బాధితులు మాట్లాడుతూ.. పలు రియల్ ఎస్టేట్ కంపెనీల వారు తమకు సంబంధించిన భూములను ఆక్రమించారని, ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీక్షలో లక్ష్మణ్, రవి, శంకర్, బాబు, లక్ష్మణ్, చందర్ రెడ్డి, గోపి, సోనీబాయి, వసుంధర, తులసి, గోమా, మున్న, శంకరమ్మ, మాణెమ్మ, పి.కవిత, వెంకటయ్య, శాంతయ్య, కొండకల్ మాజీ వార్డు సభ్యుడు, బీఆర్‌ఎస్ నాయకుడు రాజు, తండావాసులు పాల్గొన్నారు.

కారును ఢీకొన్న డీసీఎం .. కేసు నమోదు

కేశంపేట, మార్చి 17: కారును డీసీఎం ఢీకొన్న ఘటనపై కేశంపేట పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. సీఐ నరహరి తెలిపిన వివాల ప్రకారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లికి చెందిన కార్తీక్(22) వరుసకు సోదరుడైన కీర్తన్‌తో కలిసి కారులో ఈ నెల 16న షాద్‌నగర్‌లోని ఓ కంటి దవాఖానకు వెళ్లారని, తిరుగు ప్రయాణంలో ఇప్పలపల్లి ఐరన్ పరిశ్రమవద్దకు రాగానే ఎదురుగా వచ్చిన డీసీఎం డ్రైవర్ అజాగ్రత్త, అతి వేగంగా వచ్చి కారును ఢీకొట్టాడన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు క్షతగాత్రులను షాద్‌నగర్ కమ్యూనిటీ దవాఖానకు తరలించారని, ఈ ప్రమాదంలో కార్తీక్‌తోపాటు కీర్తన్‌కు గాయాలయ్యాయన్నారు. బాధిత కుటుంబ సభ్యుడు కరుణాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వైద్యం వికటించి వ్యక్తి మృతి

షాద్‌నగర్, మార్చి17: వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన షాద్‌నగర్ పట్టణంలో ఆలస్యంగా వెలుగుచూసింది. బాధితుడు, పోలీసుల కథనం ప్రకారం కేశంపేట మండలం కొనాయిపల్లి పంచాయతీ పరిధిలోని లచ్చిరాం తండాకు చెందిన వి.సామ్యనాయక్‌కు జ్వరం రావడంతో ఈ నెల 14న షాద్‌నగర్ పట్టణంలోని ఓ దవాఖానలో చేరాడు. పరీక్షలు నిర్వహించగా ప్లేట్‌లెట్స్ తక్కువ ఉన్నాయని, డెంగీ జ్వరంగా నిర్ధారించి అక్కడే వైద్యాన్ని అందించారు. ఆదివారం సామ్యనాయక్ ఆరోగ్యం మరింత క్షీణించడంతో అక్కడే మృతి చెందాడు. అయితే మృతి చెందిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలుపకుండా సర్కారు దవాఖానకు తరలించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. వైద్యం వికటించి మృతి చెందినట్లు భావించిన బాధిత కుటుంబ సభ్యులు దవాఖాన ఎదుట ఆందోళన చేపట్టి నిరసనలు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దవాఖాన నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నారు. మృతుడి కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మొక్కజొన్న పంట పరిశీలన

కేశంపేట, మార్చి 17: కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను ఏరువాక కేంద్రం మహబూబ్‌నగర్ శాస్త్రవేత్తలు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ స్థానిక అధికారిణి శిరీషతో కలిసి ఏరువాక కేంద్రం మహబూబ్‌నగర్ ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త భరత్‌భూషణ్, కీటకశాస్త్రవేత్త శైల సందర్శించి పంట పాడవడానికి గల వివరాలను క్షేత్ర ప్రదర్శనలో సేకరించారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు అధికంగా ఉందని, కోరాజిన్ మందు పిచికారీ చేయాలని రైతు శ్రీధర్‌రెడ్డికి సూచించారు. అయితే కేశంపేట మన గ్రోమోర్ దుకాణదారుల నిర్వాకంవల్లనే అప్పులు చేసి సాగు చేసిన 5 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా దెబ్బతిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అట్రాజెన్ (ప్లక్స్ 500జీ) మందు పంట చేనుపై పూర్తిగా పడవద్దని, మన గ్రోమోర్ కేంద్రం నిర్వాహకులు చెప్పిన విధంగానే మొక్కజొన్న పంట పూర్తిగా తడిసేలా పిచికారి చేస్తే పాడైపోయిందని, మన గ్రోమోర్ కేంద్రంపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

దెబ్బ తిన్న మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

చేవెళ్ల రూరల్ : విద్యార్థులకు పరీక్షా సామగ్రి అందజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు

చేవెళ్ల రూరల్, మార్చి 17 : విద్యార్థులు పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అంతారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు అన్నారు. సోమవారం చేవెళ్ల మండల పరిధి అంతారం గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు సామగ్రి అందజేశారు. ఈ సదర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామారావు మాట్లాడుతూ.. పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దని సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మణెమ్మ. ఉపాధ్యాయులు శివకుమార్, హాతిరామ్, హనీ, హైమావతి, బుచ్చిబాబు, అలివేలు మంగ, రేష్మ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కేశంపేట : విద్యార్థుల పదేళ్ల శ్రమ ఫలించే సమయం ఆసన్నమైందని, పదో తరగతి వార్షిక పరీక్షల్లో మీ ప్రతిభను నిరూపించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కేశంపేట జీహెచ్‌ఎం విద్యావతి అన్నారు. 10వ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు సోమవారం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జీహెచ్‌ఎం మాట్లాడుతూ.. పదో తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరారెడ్డి, గోవర్ధనచారి, వెంకటప్రసాద్, సునీత, అరుంధతి, ఇందిర, శ్రీలత, శంకర్, నరేందర్‌రెడ్డి, శ్రీదేవి, శారద, గోవర్ధన్ పాల్గొన్నారు.

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

చేవెళ్లటౌన్, మార్చి 17: ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరిస్తామని చేవెళ్ల ఆర్డీవో కార్యాలయ డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ తెలిపారు. సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ధరణికి సమస్యకు సంబంధించి ఒక ఫిర్యాదు అందింది. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ మాట్లాడుతూ.. ప్రతి సోమవారం నిర్వహించే ఈ ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిశీలించిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ సంధ్య, ఆపరేటర్ సర్దార్, ఫిర్యాదుదారులు ఉన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ కృష్ణంరాజు

యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి

యాచారం, మార్చి17: యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ సీఐ కృష్ణంరాజు సూచించారు. పీఎస్ పరిధిలోని మాలగూడ గ్రామంలో సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి తదితర అంశాలపై యువతకు, గ్రామస్తులకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సైబర్ క్రైమ్ నేరాలకు, ఆన్‌లైన్ గేమ్స్, గంజాయి, మత్తు పదార్థాలు, మత్తు పానియాలు, పేకాట తదితర చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దన్నారు. ఎలాంటి ఆపద వచ్చినా పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. గ్రామస్తులు దోపిడీలు, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా వెంటనే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.

లోపించిన పారిశుధ్యం

తుర్కయాంజాల్, మార్చి 17: మున్సిపాలిటీ పరిధిలోని పలు కాలనీల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతున్నది. దీంతో దుర్గంధం వెదజల్లుతుండడంతో వ్యాధులు సోకుతాయోనని భయాందోళన స్థానికులు చెందుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై మురుగునీరు పారకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



మంచాల, మార్చి 17: మంచాల జిల్లా పరిషత్ పాఠశాలలో 1999-2000సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు సోమవారం మంచాలలో ఉపాధ్యాయులతో పాటు పూర్వ విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పుడు విద్యాబుద్ధులు చెప్పిన ఉపాధ్యాయులు బాలకిష్టయ్య, జైపాల్‌రెడ్డి, యాదయ్య, రవీందర్‌రెడ్డి, ఇసాక్, వేణుగోపాల్‌లను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాండు రంగారెడ్డి, బుగ్గరాములు, మురళి, భాస్కర్‌రెడ్డి, శివశంకర్, మంగ, మంజుల, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, వంశీ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

రాఘవేందర్ (ఫైల్)

ఆమనగల్లు, మార్చి 17: ఆమనగల్లు పట్టణానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి చెందిన ఘటన ఆమనగల్లులో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామానికి చెందిన జూలూరు నర్సింహ భార్యతో కలిసి కొంత కాలం కిందట ఆమనగల్లులో స్థిరపడ్డారు. వీరికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు రాఘవేందర్ (27) ఉన్నారు. రాఘవేందర్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఇంజినీర్‌గా పని చేస్తున్నాడు. గత ఏడాది డిసెంబర్ 8వ తేదీన రాఘవేందర్‌కు నాగర్‌కర్నూల్ జిల్లా నాగర్‌కర్నూల్ మండలం కుమ్మెర గ్రామానికి చెందిన రవీనతో వివాహమైంది. ఇటీవల రాఘవేందర్ భార్య రవీన, అత్త, మామ, బావమరిదితో కలిసి శనివారం దైవదర్శనానికి తమిళనాడులోని అరుణచలం వెళ్లారు. సోమవారం విధులకు హాజరు కావడానికి అరుణాచలంలో ఆదివారం రాత్రి 9 గంటల సమయంలో భార్య రవీనతో కలిసి హైదరాబాద్‌కు బయలు దేరారు. బస్సు ఎక్కేందుకు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో రాఘవేందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలియడంతో ఆమనగల్లులో రాఘవేందర్ తల్లిదండ్రులు రాధ, నర్సింహ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

లారీ ఢీకొని మరొకరు..

చేవెళ్ల రూరల్, మార్చి 17 : అతి వేగంగా దూసుకొచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టడంతో యువకుడు మృతిచెందాడు. ఎస్సై సంతోశ్ రెడ్డి వివరాల ప్రకారం.. చేవెళ్లకు చెందిన బాగిర్తి సాయికుమార్ (23) సోమవారం బైక్‌పై వ్యక్తిగత పనిమీద ఖానాపూర్ గేటు వద్దకు వెళ్లాడు. తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో మిర్జాగూడ సమీపంలో వెనుక నుంచి వేగంగా దూసుకొచ్చిన లారీ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికుమార్ అక్కడికక్కడే మరణించాడు. మృతుడి తండ్రి బాగిర్తి వెంకటయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

పెళ్లి వేడుకలో ఘర్షణ.. పలువురిపై కేసు

మంచాల, మార్చి 17: పెళ్లి వేడుకలో ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు మద్యం సేవించి దాడి చేసుకున్న ఘటనలో పలువురిపై కేసు నమోదు చేశారు. మంచాల ఎస్సై లాలయ్య సోమవారం తెలిపిన వివరాల ప్రకారం.. మంచాల గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో తాళ్లపల్లిగూడకు చెందిన అమ్మాయి, నల్లగొండ జిల్లా నారాయణపూర్ మండలం కంకణాలగూడకు చెందిన అబ్బాయితో ఆదివారం రాత్రి పెళ్లి జరిగింది. ఈ వేడుకలో రెండు వర్గాలకు చెందిన వారు మద్యం సేవించి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. భయభ్రాంతులకు గురైన బంధువులు వెంటనే 100కు డయల్ చేశారు. పెట్రోలింగ్ పోలీసులు అక్కడికి చేరుకొని దాడికి దిగిన ఇరువర్గాలను చెదరగొట్టినట్లు చెప్పారు. దాడికి కారకులైన వెంకటేశ్, విష్ణు,